SET - II

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017
## సాంఘికశాస్త్రం - పేపర్ - 1
## (తెలుగు మీడియం)
## పార్టు - ఎ & బి

**తరగతి: 10)** **(గరిష్ఠ మార్కులు: 40)** **(సమయం: 2.45 గం॥**

---

**మార్కులు: 30** **పార్టు - ఎ** **సమయం: 2 గం॥**

*సూచనలు:*

*1. ప్రశ్నాపత్రము చదువుకోవడానికి 15 నిమిషములు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించబడినది.*

*2. పార్ట్-ఎ ప్రశ్నలకు జవాబు పత్రంలో జవాబులు రాయాలి.*

*3. పార్ట్-ఎ ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకువెళ్ళవచ్చును.*

*4. మ్యాప్ మరియు పార్ట్-బి (బిట్ పేపర్)ను జవాబు పత్రానికి జతచేసి, ఇన్విజిలేటరుకు ఇవ్వాలి.*

### *సెక్షన్ - 1*

*సూచనలు: 1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.*
*2) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.* *5×2=10*

1. పశ్చిమాన వున్న గుజరాత్‌లో కంటే, అరుణాచల్ ప్రదేశ్‌లో సూర్యోదయం రెండు గంటలు ముందు అవుతుంది. కానీ గడియారాలు అన్నీ ఒకే సమయం చూపిస్తాయి. ఎందుకని ?

2. ఈ క్రింది పట్టికను పూర్తిచేసి, మీరు గమనించిన విషయాలను వ్రాయండి.

| *వివిధ వర్గాల ప్రజలు* | *అభివృద్ధి లక్ష్యాలు/ఆకాంక్షలు* |
|---|---|
| వర్షాధార రైతులు | |
| గనుల త్రవ్వకం ప్రాంతంలోని ఆదివాసి | |
| పట్టణ ప్రాంతంలోని నిరుద్యోగ యువత | |

3. 1972-73 సం॥లో స్థూల దేశీయోత్పత్తిలో వివిధ రంగాల వాటా చూపిస్తున్న పై చార్టును గీయండి. (క్రింద ఇచ్చిన దత్తాంశాల ఆధారంగా)

వ్యవసాయ రంగం వాటా 43%,

పారిశ్రామిక రంగం వాటా 22%,

వ్యాపారం, హొటళ్ళు, రవాణా రంగం వాటా 15%

ప్రజా, సామాజిక, వ్యక్తిగత సేవలు వాటా 12%

*[Turn Over*

4. సేవారంగం ఇతర రంగాల కంటే ఎలా భిన్నమైనది ? కొన్ని ఉదాహరణలతో వివరించండి.

5. వేసవి కాలంలో కోల్‌కతాతో పోలిస్తే డార్జిలింగ్‌లో వాతావరణం ఆహ్లాదకరంగా ఎందుకు ఉంటుంది ?

## సెక్షన్ - 2

***సూచనలు:*** ***1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.***

***2) ప్రతి ప్రశ్నకు 1 మార్కు.*** ***4×1=4***

6. A.G.W. ను విస్తరింపుము.

7. ద్వీపకల్పనదులు తూర్పు వైపుకు ప్రవహించటానికి కారణం ఏమిటి ?

8. అహ్మద్‌నగర్ జిల్లా కరవు పీడిత ప్రాంతంను ఇచ్చిన పటంలో గుర్తించండి.

9. హిమాచల్ ప్రదేశ్ విద్యాభివృద్ధికి తీసుకున్న చర్యలను ప్రశంసిస్తూ ఒక ఉదాహణనివ్వండి.

## సెక్షన్ - 3

***సూచనలు:*** ***1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.***

***2) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.*** ***4×4=16***

10. హిమాలయాల్లో అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణిని శివాలిక్ శ్రేణి అంటారు. శివాలిక్ శ్రేణి 10-50 కి.మీ. వెడల్పులో ఉంటుంది. దీంట్లోని పర్వతాల ఎత్తు 900-1100 మీ॥ మధ్య ఉంటుంది. ఈ శ్రేణిని వేరు వేరు ప్రాంతాలలో వేరు వేరు పేర్లతో పిలుస్తారు. జమ్ము ప్రాంతంలో జమ్ము కొండలు అనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మీకొండలు అనీ, అసోంలో కచార్ అనీ రకరకాల పేర్లతో పిలుస్తారు. ఈ ప్రాంతంలో పెద్ద పెద్ద రాళ్ళు, ఒండ్రు మట్టి ఉంటుంది. నిమ్న హిమాలయ, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్' అంటారు. వీటిలో కొన్ని ప్రసిద్ధిగాంచిన డూన్‌లు డెహ్రాడూన్, కోట్లిడూన్, పాట్లిడూన్ మొదలైనవి.

పై పేరాగ్రాఫ్‌ను చదివి, ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలను వ్రాయండి.

***ప్రశ్నలు:***

a) శివాలిక్ శ్రేణి పర్వతాల వెడల్పు ఎంత ?

b) అరుణాచల్ ప్రదేశ్‌లో శివాలిక్ పర్వతాలను ఏమని పిలుస్తారు ?

c) డూన్‌లు ఎక్కడ వున్నాయి ?

d) కొన్ని ప్రసిద్ధిగాంచిన డూన్‌లు పేర్లు వ్రాయండి.

***(లేదా)***

***[Contd..on 3rd page***

## SET - II

**వాతావరణ మార్పువల్ల అసాధారణ పరిస్థితులు: నిపుణులు**

హైదరాబాదులో తరచు కురుస్తున్న అకాల వర్షాల వల్ల వాతావరణ శాఖ అధికారులు ఆశ్చర్యపోతున్నారు. దేశంలోని వాతావరణాన్ని ముందుగానే అంచనా వేయగలగటం రానురాను మరింత కష్టతరం అవుతోందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా వాతావరణ వ్యవస్థలో అసాధారణ మార్పులను గమనిస్తున్నాం, ఫలితంగా ఊహించని విధంగా వాతావరణం ఉంటోంది.

దేశంలోని తీవ్ర వేసవి, రంగారెడ్డిజిల్లా చేవెళ్లలో ఉన్నట్టుండి వడగళ్లు పడటం, ఉత్తరాఖండ్‌లో కుండపోత, నైరుతి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించటం, ఆలస్యంగా వెనక్కి మరలటం వంటి ముందుగానే ఊహించలేని పరిస్థితులను గమనించిన తరువాత వాతావరణం వింతగా ప్రవర్తిస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు.

ఒంగోలులో 341 మి.మీ వర్షపాతం పడింది. ఇది మొత్తం వార్షిక వర్షపాతంలో మూడొంతుల కంటే ఎక్కువ. రాష్ట్రమంతా కురిసిన పెద్ద వానల వల్ల అనేక పంటలు, ప్రత్యేకించి పత్తి నష్టపోయాయి. అయితే ఒక మంచి వార్త ఏమిటంటే, ఆంధ్రప్రదేశ్‌లోని 80,000 చెరువులలో 75 శాతం నీటితో నిండాయి.

*(టైమ్స్ ఆఫ్ ఇండియాలో 2013 అక్టోబరు 25 వార్తా కథనం, కొద్దిపాటి మార్పులతో)*


పై వార్తా పత్రికలో న్యూస్ చదివి, వాతావరణ మార్పులపై వ్యాఖ్యానించండి ?

11. మీ ప్రాంతంలో ఏ ఏ అవసరాలకు నీటి కొనుగోలు, అమ్మకం జరుగుతోంది ? దీనిపై ఏమైనా నియంత్రణలు ఉండాలా ? చర్చించండి ?

**(లేదా)**

అబ్బాయిలతో పోలిస్తే, అమ్మాయిల చదువుకు తల్లిదండ్రులు తక్కువ ప్రాధాన్యత ఎందుకు ఇస్తున్నారు ?

12.




పై క్లైమోగ్రాఫ్‌ను పరిశీలించి, ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

**[Turn Over**

*ప్రశ్నలు:*

a) ఏ నెలలో అత్యధిక వర్షపాతం నమోదయింది ?

b) జూన్, అక్టోబరుల మధ్య గరిష్ట వర్షపాతం ఎందుకు సంభవిస్తుంది ?


c) మార్చి, మే నెలల మధ్య అత్యధిక ఉష్ణోగ్రత ఎందుకు సంభవిస్తుంది ?

d) ఉష్ణోగ్రత, వర్షపాతాలలో మార్పులకు కారణమయ్యే భౌగోళిక అంశాలను పేర్కొనండి?

***(లేదా)***

క్రింది పై చార్టులను పరిశీలించి, క్రింద ఇవ్వబడిన పట్టికను పూర్తి చేయండి.

***మూడు రంగాలలో స్థూల దేశీయోత్పత్తి (GDP) వాటా***




ఇచ్చిన 'పై' చార్టులు చూసి, కింది పట్టిక నింపండి.

| రంగం | ***ఉపాధి (%)*** | | ***స్థూల దేశీయోత్పత్తి (%)*** | |
|---|---|---|---|---|
| | 1972-73 | 2009-10 | 1972-73 | 2009-10 |
| వ్యవసాయం | | | | |
| పరిశ్రమలు | | | | |
| సేవలు | | | | |

13. క్రింది వాటిని భారతదేశ పటంలో గుర్తించండి.

1) చండీఘడ్ 2) హిందూ మహాసముద్రం

3) నాగాలాండ్ 4) ఆరావళి పర్వతాలు

***(లేదా)***

1) నర్మదా నది 2) నీలగిరి పర్వతాలు

3) రాణా ఆఫ్ కచ్ 4) పాక్ జలసంధి

* * * * *

SET - II

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017
## సాంఘికశాస్త్రం - పేపర్ - 1
## (తెలుగు మీడియం)
## పార్టు - బి

తరగతి: 10) (మార్కులు: 10) (సమయం: 30 ని॥

విద్యార్థిపేరు: ....................................................................క్రమసంఖ్య: ............................................

| విద్యా ప్రమాణం | విషయావగాహన | పాఠ్యాంశాన్ని చదివి, అర్థం చేసుకొని, వ్యాఖ్యానించడం | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించడం | పట నైపుణ్యాలు | ప్రశంస, సున్నితత్వం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్న నెంబర్లు | 7, 8, 9 మరియు 14 నుండి 33 | 1 | 2,10,12 | 3 | 4,11,13 | 5,6 | 33 |
| కేటాయించిన మార్కులు | 13 | 2 | 10 | 2 | 10 | 3 | 40 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

*సూచన: 1) క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానమును గుర్తించి దానిని సూచించు అక్షరమును బ్రాకెట్లలో వ్రాయుము.*

*2) ప్రతి ప్రశ్నకు ½ మార్కు.* ***20×½=10***

14. ద్వీపకల్ప భారతదేశంలో అతి ఎత్తైన శిఖరం ( )
ఎ) K2 శిఖరం బి) అనైముడి శిఖరం
సి) దొడబెట్ట శిఖరం డి) గురు శికార్ శిఖరం

15. హిమాలయ పర్వతాలు మొత్తం పొడవు ( )
ఎ) 2400 కి.మీ బి) 2200 కి.మీ
సి) 2500 కి.మీ డి) 2600 కి.మీ

16. కుడంకుళం అణు విద్యుత్ కేంద్రం వున్న రాష్ట్రం ( )
ఎ) కేరళ బి) ఆంధ్రప్రదేశ్ సి) తమిళనాడు డి) కర్ణాటక

17. 2016 ప్రపంచ మానవ అభివృద్ధి నివేదిక ప్రకారం భారతదేశం స్థానం ( )
ఎ) 136 బి) 135 సి) 134 డి) 130

*[Turn Over*

18. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (ఆధారిత సంవత్సరం) ( )
    ఎ) 2008-09 బి) 2010-11
    సి) 2009-10 డి) 2007-2008
19. 2011 సం॥ జనాభా లెక్కల ప్రకారం పని చేస్తున్నవారి సంఖ్య ( )
    ఎ) 46 కోట్ల మంది బి) 56 కోట్ల మంది
    సి) 36 కోట్ల మంది డి) 45 కోట్ల మంది
20. స్థూల జాతీయోత్పత్తి అనేది ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేసిన ...... మొత్తం విలువ ( )
    ఎ) అన్ని వస్తువులు, సేవలు
    బి) అన్ని మాధ్యమిక వస్తువులు, సేవలు
    సి) అన్ని అంతిమ వస్తువులు, సేవలు
    డి) అన్ని అంతిమ, మాధ్యమిక వస్తువులు, సేవలు
21. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉష్ణోగ్రత, వర్షపాతంలలో తేడా వుందని తెలియజేయు రేఖలు ( )
    ఎ) ఐసోబార్‌లు బి) ఐసోటోపులు
    సి) ఐసోహైట్స్ డి) క్లైమోటోగ్రాఫ్‌లు
22. ట్రేడ్ అన్న పదం (Trade) ......భాష నుంచి వచ్చింది ( )
    ఎ) గ్రీక్ బి) లాటిన్ సి) జర్మన్ డి) ఇటలీ
23. బ్రహ్మపుత్రనది ఏ హిమానీనదం నుంచి పుట్టింది ( )
    ఎ) చెమయుంగ్ డంగ్ హిమానీనదం బి) గంగోత్రి హిమానీనదం
    సి) సతప్‌నాథ్ హిమానీనదం డి) సియాచిన్ హిమానీనదం
24. భూగర్భ జలవివాదం ........రాష్ట్రంలో గ్రామ పంచాయితీకి, కోకాకోలా కంపెనీకి మధ్య వచ్చింది ( )
    ఎ) తమిళనాడు బి) కేరళ సి) కర్ణాటక డి) గోవా
25. జనాభా సేకరణ, నమోదులను నిర్వహించే సంస్థ ( )
    ఎ) సెన్సెస్ ఆఫ్ ఇండియా
    బి) సెంట్రల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్
    సి) నేషనల్ శాంపిల్ సర్వే ఆఫ్ ఇండియా
    డి) నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ

*[Contd..on 3rd page*

## SET - II

26. నదుల ప్రవాహ మార్గాలలో వక్రతలు ఏర్పాటు చేయని నదులు ( )
ఎ) హిమాలయ నదులు బి) ఎడారి నదులు
సి) ద్వీపకల్ప నదులు డి) పైవేవి కావు

27. తుంగభద్ర ఆనకట్ట నిల్వ సామర్థ్యం 50 సంవత్సరాల క్రితం 376.6 కోట్ల.ఘ.మీ కాగా, ప్రస్తుతం నీటి నిల్వ సామర్థ్యం 84.9 కో.ఘ.మీ. తగ్గి పోయింది. కారణాలు ( )
ఎ) ఇనుప ఖనిజం త్రవ్వడం వలన
బి) శాండూర్ వద్ద మాంగనీసు త్రవ్వకాలు వలన
సి) పరీవాహక ప్రాంతంలో నేల కోతకు గురవటం
డి) పైవన్నీ

28. హరిత గృహ వాయువుగా ఎక్కువ శక్తిమంతంగా పనిచేసే వాయువు ( )
ఎ) మిథేన్ బి) కార్బన్ డై యాక్సైడ్ సి) హైడ్రోజన్ డి) హీలియం

29. అరబ్ వర్తకులు ఋతుపవనాలు సహాయంతో ...వైపుకి ప్రయాణించేవాళ్ళు ( )
ఎ) పాకిస్తాన్ తీరం బి) బంగ్లాదేశ్ తీరం వైపు
సి) భారతదేశ తీరం వైపు డి) మయన్మార్ తీరం వైపు

30. వేరుగా ఉన్న దానిని గుర్తించండి. ( )
ఎ) టీచర్ బి) డాక్టర్
సి) ఇంజనీర్ డి) కూరగాయలు అమ్మే వ్యక్తి

31. కొల్లేరు, పులికాట్ సరస్సుల మధ్యవున్న తీరాన్ని ...అని పిలుస్తారు ( )
ఎ) ఉత్కళ్ తీరం బి) సర్కార్ తీరం
సి) మలబార్ తీరం డి) కోర మాండల్ తీరం

32. శివాలిక్ పర్వత పాదభాగంలో వున్న సన్నటి మేఖలను ..... అంటారు.( )
ఎ) భంగర్ బి) ఖాదర్ సి) భాబర్ డి) టెరాయి

33. భారతదేశ భూస్వరూపాలలో అతి పురాతనమైనది ( )
ఎ) గంగా-సింధు మైదానాలు బి) హిమాలయాలు
సి) థార్ ఎడారి డి) ద్వీపకల్ప పీఠభూమి

* * * * *

**SET - II**

